# విశాలక్ష్మి పథకం ప్రారంభం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-నంద్యాల పట్టణంలో పేదల ఆకలి తీర్చేందుకు గోళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో విశాలక్ష్మి పథకాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. రూపాయికే వెజిటబుల్ పలావ్, కర్రీ అందజేస్తున్నట్లు చెప్పారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన పలావ్ కౌంటర్‌ను కూరగాయల మార్కెట్ ప్రసాద్, ఏపీయుడబ్లుజె జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాషా, నూర్ భాషా ప్రారంభించారు. వైకుంఠ ఏకాదశి రోజున తల్లి విశాలాక్షి పేరిట ఈ పథకాన్ని ప్రారంభించడం శుభ పరిణామమని వారు తెలిపారు.గోళ్ళ రాజేష్ పేదల కోసం నంద్యాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఈవీఎం గోదాముల తనిఖీ--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30 :భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎంల గోదాములను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం పర్యవేక్షించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల సీళ్లను పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈవీఎంల భద్రతకు ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాముసాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్ పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

# ముక్కోటి ఏకాదశి మహిమ--

## వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం--

## భక్తులతో కిటకిటలాడిన కోదండరామాలయం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-నంద్యాల, ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని సంజీవనగర్ కోదండరామాలయం ఆవరణంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వైకుంఠ ద్వారం



గుండా భక్తులు శ్రీమన్నారాయణుడిని దర్శించుకొని పునీతులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే మోక్ష ప్రాప్తి కలుగుతుందని హిందూ శాస్త్రాలు పేర్కొంటున్నాయని తెలిపారు. ఈ పవిత్ర రోజున దేవతలందరూ మహావిష్ణువును వైకుంఠంలో దర్శించుకుంటారని విశ్వాసం ఉందని వివరించారు.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో క్రమబద్ధంగా నిలబడి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఆధ్యాత్మిక శోభతో సాగాయి.

## మానవతా సేవా సంస్థ సేవలు విస్తరించాలి..

ఒంగోలు, మానవత సంస్థ సేవా సంస్థ ఒంగోలు శాఖ విస్తృత సమావేశం ఒంగోలు అంజయ్య రోడ్డు బీసీ భవన్ నందు జరిగిన సభకు మానవత సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన మా సంస్థ సభ్యులు మాజీ కౌన్సిలర్ పేలప్రోలు బ్రహ్మానందం గారికి నివాళులర్పిస్తూ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దుఃఖం లో ఉన్నవారిని ఓదార్చిమన చేయూత ద్వారా ఒక భరోసా కల్పించడమే మానవత లక్ష్యమని తెలిపారు.మానవతా సేవ సంస్థ కార్యక్రమాలు విస్తరించి సభ్యత్వం ఎక్కువ మందిలో చేర్పించి సేవా కార్యక్రమాలు చేయాలని మరణించిన వారికి ఉచిత మార్చురీ బాక్సులు అంతిమ వాహనం ఏర్పాటు చేయాలని మరణించిన పేదలకు మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించి వారికి సహాయపడాలని తెలిపారు మానవతా సభ్యులకు అనారోగ్యంతో ఉన్న వారికి వైద్య ఖర్చులకు సహాయ పాడాలని పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి రక్తదాన శిబిరాలు నిర్వహించాలి పేదలు నివసించే ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు .

# వి సి ఈ ఏ, లూయీ బ్రెయిలీ లిపి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

విభారే న్యూస్ డిసెంబర్ 30 ఎమ్మిగనూరు..విజుయల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (వి సి ఈ ఏ), లూయి బ్రెయిలీ లిపికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్స్ ను, డైరీలను ఆవిష్కరించిన ఎమ్మిగనూరు శాసనసభ్యులు డా. బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, మల్లెల గ్రూప్స్ అధినేత, దివ్యాంగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు.ఎమ్మిగనూరు పట్టణంలోని విజు యల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరేష్, గిరిబాబుల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు శాసనసభ్యులు టీవీ జై నాగేశ్వర రెడ్డి దివ్యాంగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు




చేతుల మీదగా విజుయల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లూయి బ్రెయిలీ కి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్స్ ను డైరీలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీ వీ జయ నాగేశ్వర్ రెడ్డి, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు మాట్లాడుతూ విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, లూయి బ్రెయిలీ లిపిలో ఉన్నటువంటి నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లును ఆవిష్కరించడం చాలా సంతోషకరం. ఈ సందర్భంగా విజువల్లి ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ప్రతి సభ్యుడికి కూడా అడ్వాన్స్ గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విజుయల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు చేతులమీదుగా మా నూతన సంవత్సర క్ అదేవిధంగా ఈ రాయలసీమ పశ్చిమ ప్రాంతంలోసకలాంగులతో పాటు వికలాంగులు కు ఏ ఆపద వచ్చిన ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలికేటటువంటి వ్యక్తి మల్లెల గ్రూప్స్ అధినేత, దివ్యాంగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు ని, మా నూతన క్యాలెండర్లను డైరీలను స్పాన్సర్ చేసినటువంటి మహానుభావుడు మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు ని, అలాంటి మానవత్వం కలిగిన వ్యక్తిని ఈ 26 జిల్లాల్లో పరిచయం చేయాదల్చమని, అంతేకాకుండా అంధుల యొక్క ఆశాజ్యోతి లూయి బ్రెయిలీ యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం కలెక్టరేట్ ఆవరణంలో కలెక్టర్ పర్మిషన్ ఇప్పించిన మానవతవాది. అంతేకాదు డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలోనే లూయి బ్రెయిలీ విగ్రహ ఏర్పాటుకు కూడా భూమి పూజ చేయడం జరుగుతుందని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల గ్రూప్ సభ్యులకు రాష్ట్ర ప్రజానీకానికి అడ్వాన్సుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగనేటి నరసన్న, న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సామెల్, సతీష్ మల్లెల గ్రూప్ సభ్యులు, మొదలగు వారు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో బీజేపీ రాజకీయ చలనం--

## అభిరుచి మధు నేతృత్వంలో సంస్థాగత బలోపేతం--

## మండలాల నుంచి గ్రామాల వరకు పార్టీ విస్తరణ--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లాలో రాజకీయంగా దూకుడు పెంచింది. పార్టీని కేవలం ఎన్నికల పరమైన రాజకీయాలకే పరిమితం చేయకుండా, సంస్థాగతంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో అభిరుచి మధు తీసుకుంటున్న చర్యలు ఈ ఏడాది స్పష్టంగా కనిపించాయి.జిల్లాలోని మొత్తం 29 మండలాల్లో బీజేపీ మండల కమిటీలను పూర్తిస్థాయిలో



ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రతి గ్రామంలో క్రియాశీలక కార్యకర్తలను గుర్తించి పార్టీ బాధ్యతలు అప్పగించే విధంగా ప్రణాళిక అమలు చేస్తున్నారు. గ్రామ స్థాయిలో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేస్తేనే భవిష్యత్తులో పార్టీకి బలమైన పునాది ఏర్పడుతుందన్న అభిప్రాయంతో అభిరుచి మధు ముందుకు సాగుతున్నారు.పార్టీ కార్యక్రమాల్లో క్రమశిక్షణ, నిరంతరత ఉండేలా ప్రత్యేకంగా దృష్టి సారించారు. మండలాల వారీగా సమావేశాలు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసే బాధ్యతను కూడా కార్యకర్తలకు అప్పగించి, గ్రామ గ్రామాన బీజేపీ ఉనికిని బలపరుస్తున్నారు.2025 సంవత్సరంలో నంద్యాల జిల్లాలో బీజేపీ నిర్వహించిన పలు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్న సభలు, సమావేశాలు పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. అలాగే మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణను జిల్లాలో ఘనంగా నిర్వహించడం ద్వారా బీజేపీ తన భావజాలాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లగలిగింది.ఇవే కాకుండా శ్రీశైలం ఆలయ చైర్మన్ పదవికి బీజేపీకి చెందిన రమేష్ నాయుడుకు అవకాశం దక్కడం పార్టీకి రాజకీయంగా, సంస్థాగతంగా మరింత బలం చేకూర్చిన అంశంగా మారింది. ఈ పరిణామాలతో జిల్లా వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు కనిపిస్తోంది.మొత్తంగా నంద్యాల జిల్లాలో అభిరుచి మధు నాయకత్వంలో బీజేపీ సంస్థాగతంగా బలోపేతం అవుతూ, రాబోయే రాజకీయ పరిణామాలకు సిద్ధమవుతోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# కనిపించని ఫాగింగ్ మిషన్లు--

## దోమలతో పట్టణ ప్రజల ఇబ్బందులు--

## రోజుకు 60 లీటర్ల డీజిల్ గల్లంతు--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-పట్టణంలో దోమల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం వేళ నుంచి రాత్రి వరకు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాల ముప్పు ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది.మున్సిపల్ శాఖ ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఫాగింగ్ మిషన్లు ఎక్కడా కనిపించడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. రికార్డులకే పరిమితమై ఫాగింగ్ జరుగుతోందని విమర్శిస్తున్నారు.ప్రతిరోజూ సాయంత్రం సుమారు 60 లీటర్ల డీజిల్ వినియోగం చూపుతున్నారని, ఆ డీజిల్ వాస్తవంగా ఎక్కడ ఉపయోగిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫాగింగ్ లేకుండానే డీజిల్ ఖర్చు చూపడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దోమల నియంత్రణలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హడావిడి, ప్రకటనలు మాత్రమే తప్ప ఆచరణలో మాత్రం ఫలితాలు కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.తక్షణమే పట్టణంలోని అన్ని వార్డుల్లో ఫాగింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, డీజిల్ వినియోగంపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ముక్కోటి ఏకాదశి వేడుక--

## మద్దులేటి స్వామి ఉత్తర ద్వార దర్శనం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30 :నంద్యాల పట్టణం తెలుగు పేటలో గల శ్రీ ఫణ మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నాలుగు గంటల నుంచే స్వామివారికి విశేష పంచామృత అభిషేకం, గూడుపానీయం అభిషేక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు.అభిషేకాల అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి గూడుపానీయం పానకం అభిషేకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థ ప్రసాదాలు అందజేశారు.ముఖ్య ఆకర్షణగా ఉత్తర ద్వారం వద్ద గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామివారి దర్శనం ఏర్పాటు చేశారు. వైకుంఠ ఉత్తర ద్వార దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. భక్తులు స్వామి నామస్మరణ చేస్తూ క్రమబద్ధంగా దర్శనం చేసుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో స్వామివారి సన్నిధిలో మార్కెట్ ప్రసాద్--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల మార్కెట్ ప్రసాద్ దంపతులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అహోబిలంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలలో పాల్గొని కుటుంబ సమేతంగా స్వామివారి కృప కోసం ప్రార్థనలు చేశారు.దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో భజన సంఘాల సభ్యులను మార్కెట్ ప్రసాద్ కలిశారు. భజన కార్యక్రమాలు నిర్వహించడంలో ఎదురవుతున్న సమస్యలను సభ్యుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. భక్తి, సంప్రదాయం, సేవా భావం కలిసిన భజన ఉద్యమానికి తనవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.భజన సంఘాలు సమాజాన్ని సన్మార్గంలో నడిపించే శక్తివంతమైన వేదికలని మార్కెట్ ప్రసాద్ పేర్కొన్నారు. యువత భజన కార్యక్రమాల వైపు ఆకర్షితులయ్యేలా ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భక్తి కార్యక్రమాలకు అహోబిలం క్షేత్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు మార్కెట్ ప్రసాద్ దంపతులకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ముక్కోటి ఏకాదశి రోజున అహోబిలం క్షేత్రం భక్తులతో నిండిపోగా, భక్తి వాతావరణం వెల్లివిరిసింది.

## సఖీ సురక్షతో పట్టణ మహిళల ఆరోగ్య రక్షణ--

### మెప్మా ?ఎన్యూహెచ్ఎం సంయుక్తంగా అమలు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యానికి అనుగుణంగా నంద్యాల పట్టణంలో స్వయం సహాయక బృందాల మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం సఖీ సురక్షా కార్యక్రమంను అమలు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి శేషన్న తెలిపారు.మెప్మా, జాతీయ నగర ఆరోగ్య మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, 35 సంవత్సరాలు పైబడిన ఎస్హెచ్‌జి మహిళలకు జీవనశైలి సంబంధిత వ్యాధులను ముందస్తుగా గుర్తించి నివారణ చర్యలు చేపడుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పట్టణాల్లో పేద మహిళలు పని ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆరోగ్యంపై శ్రద్ధ చూపలేకపోతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఉచితంగా సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా మహిళల ఆరోగ్య భద్రతను మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు.నఖీ నురక్షా ఆరోగ్య పరీక్షల టైమ్ టేబుల్31-12-2025 బుధవారంవార్డు నంబర్లు 1 నుంచి 12వేదిక: ఎన్టీఆర్ షాదిఖాన ఆత్మకూరు బస్ స్టాండ్, 02-01-2026 శుక్రవారంవార్డు నంబర్లు 13 నుంచి 27-టౌన్ హాల్, రామకృష్ణ డిగ్రీ కాలేజీ. 03-01-2026 శనివారంవార్డు నంబర్లు 28 నుంచి 34-టౌన్ హాల్, రామకృష్ణ డిగ్రీ కాలేజీ , 05-01-2026 సోమవారంవార్డు నంబర్లు 35 నుంచి 42-టౌన్ హాల్, రామకృష్ణ డిగ్రీ కాలేజీ , ప్రతి రోజు సుమారు 30 మంది మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**